క్లుప్తంగా

చినరావూరులో క్షుద్రపూజల కలకలం!



తెనాలిరూరల్: చినరావూరులో క్షుద్రపూజల కలకలం రేగింది. చినరావూరు రైల్వే స్టేషన్‌కి వెళ్లే దారిలో నాలుగు రోడ్ల కూడలిలో అర్ధరాత్రి పూజలు చేసిన ఆనవాళ్లను శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించారు. రోడ్డు మధ్యలో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, కొబ్బరికాయలు, ఎండుమిర్చి, రక్తంతో పూజలు చేసినట్టు ఉంది. ఎవరైనా క్షుద్రపూజలు చేయించారా లేక ఆకతాయిల పనా అని ఇక్కడి ప్రజలు ఆరా తీస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉండేవని, ప్రస్తుతం పని చేయడంలేదని స్థానికులు చెబుతున్నారు.

పేద పాస్టర్లకు నిత్యావసరాలు



తెనాలిఅర్బన్: మైకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఐతానగర్‌లోని మైకా చర్చి వద్ద శుక్రవారం పేద పాస్టర్లకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పాముల రవికుమారి, పాముల రిచర్డ్, అనూష, సునీల్, రూతమ్మ, సంసోను, కృష్ణారావు పాల్గొన్నారు.

కాపునాడు క్యాలెండర్ ఆవిష్కరణ



తెనాలిఅర్బన్: వంగవీటి రాధా రంగా స్మారక కాపు యువజన సేవా సమితి వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో ఇంజినీర్ చెన్నంశెట్టి రమేష్ సహకారంతో కొత్తగా రూపొందించిన క్యాలెండర్‌ను ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత చందు రామారావు ఆవిష్కరించారు. బాలాజీరావుపేటలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో దాది సూరయ్య, పొన్నం విజయ్‌కుమార్, గాజుల మోహన్, దివ్వెల ఏడుకొండలు, మైలా నాగరాజు, తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు వెంకటేశ్వరరావు, పేటేటి రవి, మిరియాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

27న విశాఖలో కార్మిక మహాగర్జన



పాత గుంటూరు: విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈనెల 27న విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనకు మద్దతుగా 23, 24 తేదీల్లో జిల్లావ్యాప్తంగా ఆర్డీవో కార్యాలయం వద్ద దీక్షలు, 25న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ తెలిపారు. కొత్తపేటలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ-ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం విశాఖలో జనవరి 27న నిర్వహించనున్న మహాగర్జన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, ఆటో డ్రైవర్స్ - వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి మంగా శ్రీనివాసరావు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

రేపు గ్రూప్-2 ఉచిత అవగాహన సదస్సు

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీపీఎస్సీ త్వరలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల ప్రయోజనార్థం ఈనెల 22న ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ పి.కృష్ణప్రదీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని అకాడమీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్న సదస్సులో సీనియర్ అధ్యాపకులతో గ్రూప్-2 సిలబస్, ప్రిపరేషన్ స్ట్రాటజీ, నోట్సు మేకింగ్, సమయపాలన తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఉచిత అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు 91332 37733, 040-35052121 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్రజామనోగతం తెలుసుకునేందుకే గడప గడపకు..

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- 20వ వార్డులో ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిఅర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అందించిన సంక్షేమ పాలన గురించి ప్రజలకు వివరించడంతోపాటు వారి మనోగతాన్ని తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 20వ వార్డు షరాఫ్ బజార్ నుంచి శుక్రవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ 20వ వార్డు నాయకులు కొల్లా గురునాథ్ గుప్తా, వైఎస్సార్ సీపీ వార్డు నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వార్డులోని ప్రతి ఇంటికీ ఎమ్మెల్యే వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ చిరు వ్యాపారులను గత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చిరు వ్యాపారులను జగనన్న చేదోడు, జగనన్న తోడు పథకాల ద్వారా ఆదుకున్నట్టు చెప్పారు. 20వ వార్డులో ఎక్కువ మంది వ్యాపారులు నివసిస్తున్నారని, వారందరికీ అనేక సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. వార్డులో వైఎస్సార్ ఆసరా 255 మందికి, వైఎస్సార్ సున్నావడ్డీ 270 మందికి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన 260 మందికి, అగ్రి గోల్డ్ సాయం 120 మందికి, జగనన్న అమ్మ ఒడి 227 మందికి, వైఎస్సార్ చేయూత 70 మందికి, జగనన్న తోడు 24 మందికి, ఇళ్ళ స్థలాలు 333 మందికి అందించినట్లు చెప్పారు. వార్డులో ఇప్పటి వరకు రూ.8.88 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ కావేటి నిర్మల, కౌన్సిలర్లు షేక్ దుబాయ్‌బాబు, యాతాటి అనిల్, పేరం సంజీవరెడ్డి, ఆవుల కోటయ్య, మొగల్ అహ్మద్, 20వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు గోల్డ్ రహిమా, దామర్ల విజయరాణి, అన్నవరపు మధు, పొన్నూరు శ్యామల రావు, జక్కా రాంబాబు, షేక్ జాకీరా, కొల్లా మోహన్ గుప్తా, అనుమలశెట్టి మహేష్, తేజ, గఫూర్, బైన శ్రీను, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, కనమర్లపూడి సుబ్రమణ్యం, అక్కల త్రిపుర, ఆలూరి శ్రీను, కిరణ్, చిన్ని కృష్ణ, నందివెలుగు సర్పంచ్ దూళ్ళిపాళ్ళ పవన్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్ఆర్‌కె శర్మ, దేసు శ్రీనివాసరావు, కాళిదాసు వెంకటేశ్వరరావు, అక్కిదాసు కిరణ్‌కుమార్, కాళిదాసు వెంకట సత్యం, షేక్ గఫూర్, కోలా వాసు, కఠారి హరిష్, కావేటి ఈశ్వరరావు, గుంటూరు కృష్ణ, అడుసుమల్లి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, టోపి సుభానీ, నల్లగొర్ల నాగేశ్వరరావు, పెదలంక వెంకటేశ్వరరావు, హరిదాసు గౌరిశంకర్, టెక్స్ బాల తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రహిత తెనాలి కోసం సమన్వయ ప్రణాళిక

వైద్యాధికారులతో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: క్యాన్సర్ రహిత తెనాలి ఆశయ సాధన కోసం సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి జరగాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సూచించారు. మహిళలకు క్యాన్సర్ ముందస్తు పరీక్షల ఆవశ్యకతను తెలియజెప్పి స్వచ్ఛందంగా పరీక్ష చేయించుకునేలా కృషి చేయాలని చెప్పారు. దీనికోసం తగిన కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. క్యాన్సర్ రహిత తెనాలి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న ఉచిత స్క్రీనింగ్ వైద్యశిబిరాలను ఇప్పటికి ఆరు చోట్ల 27 వార్డులకు పూర్తిచేసిన విషయం తెలిసిందే. తొలి దశ కార్యాచరణ పూర్తి కానున్నందున రెండో దశలో అమలు చేయాల్సిన ప్రణాళికపై శుక్రవారం ఎమ్మెల్యే శివకుమార్, వైద్యాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో డెప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ హెలెన్ నిర్మల, శారద సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ శారదతో ఇప్పటివరకు జరిగిన కార్యాచరణపై సమీక్షించారు. వార్డుల్లో నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షల శిబిరాలు, ఆయా శిబిరాల్లో గుర్తించిన కేసుల్లో అందిస్తున్న చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. మరింత విజయవంతంగా ముందుకు వెళ్లాల్సిన ప్రణాళికపై చర్చించారు. పట్టణంలోని అయిదారు వార్డులకు కలిపి ఒకచోట ఏర్పాటు చేస్తున్న వైద్యశిబిరాలకు మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. ఇతర వార్డుల్లోనూ శిబిరాలను నిర్వహించాక, ప్రతి మహిళకు ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, అందుకు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. అందుకు తగిన కార్యాచరణను సిద్ధంచేయాలన్నారు.

గర్భాశయ వ్యాధులపై ఉచిత వైద్యశిబిరం



మాట్లాడుతున్న డాక్టర్ పావనీ ప్రియాంక

తెనాలి: పట్టణంలోని హ్యాపి హాస్పిటల్ సారథ్యంలో మహిళలకు గర్భాశయ వ్యాధులపై ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పావనీ ప్రియాంక తెలిపారు. ప్రభుత్వ రంగంలో పనిచేసే మహిళా ఉద్యోగినులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హాస్పిటల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్‌క్రాస్ సొసైటీ తెనాలి చైర్‌పర్సన్ ముమ్మనేని భానుమతి, డాక్టర్ కృష్ణ, డాక్టర్ అరుణ్‌తేజతో కలిసి మాట్లాడారు. జనవరి నెల సర్వైకల్ అవగాహన మాసం కావటంతో శుక్రవారం నుంచే ఈ శిబిరాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు జరిగే శిబిరంలో మహిళా ఉద్యోగులకు ఉచితంగా గర్భాశయ వైద్య పరీక్షలు చేస్తామన్నారు. 20 ఏళ్ల వయసు పైబడిన వారు, వివాహమైన వారు, 60 సంవత్సరాల వయస్కులు కూడా పరీక్ష చేయించుకోవచ్చని వివరించారు.

సాంఘిక నాటక కళాకారుడు ఆనందరావుకు సన్మానం



ఆనందరావును సన్మానిస్తున్న శ్రీకాంత్, చలపతిరావు తదితరులు

తెనాలిఅర్బన్: నందమూరి తారక రామారావు శత జయంత్యుత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో శుక్రవారం సామ్రాట్ అశోక చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శనివారం రౌడీ రాముడు, కొంటె కృష్ణుడు చిత్రాలను ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ప్రముఖ సాంఘిక నాటక కళాకారుడు ఎంపీ ఆనందరావును సన్మానించారు. కార్యక్రమంలో తోట శ్రీకాంత్, శాఖమూరి చలపతిరావు, ఎంపీ శ్రీదేవి, ఎంపీ బాలసుబ్రమణ్యం, తుమ్మలపల్లి నటరాజు, దేవిశెట్టి కృష్ణారావు, పెమ్మసాని పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్‌టీఆర్ జగన్, ముప్పనేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, వినుకొండ శ్రీరామమూర్తి, కన్నెగంటి మధు, తరణి హేమంత్ కుమార్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌కు ప్రశంసలు



క్యాన్సర్ వార్డులో పరికరాన్ని పరిశీలిస్తున్న వైద్యులు

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో రోగులకు సేవలు ప్రశంసనీయమని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ గడ్డిపాటి జగదీష్‌బాబు తెలిపారు. జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌ను శుక్రవారం డాక్టర్ జగదీష్‌బాబుతో పాటు వారి కుటుంబ సభ్యులు గడ్డిపాటి నెహ్రూబాబు, డాక్టర్ గడ్డిపాటి స్వరూప రాణి, డాక్టర్ నీత చంద్రావలి సందర్శించారు. ఇటీవల నాట్కో ట్రస్ట్‌తో కలిసి గడ్డిపాటి కస్తూరిదేవి, డాక్టర్ రామమోహన్ రావు, శివరామకృష్ణబాబు జ్ఞాపకార్థం క్యాన్సర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక సాంకేతిక మమోగ్రఫి పరికరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి మాట్లాడుతూ జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌కి గడ్డిపాటి కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. నాట్కో సెంటర్ సమన్వయకర్త అశోక్ కుమార్ క్యాన్సర్ రోగులకు అందుతున్న సేవల్ని గడ్డిపాటి కుటుంబ సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ శివ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, అభిషేక్ పాల్గొన్నారు.

ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్



సమావేశంలో ప్రసంగిస్తున్న వీసీ రాజశేఖర్

ఏఎన్‌యూ: ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉందని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల 2022-23 విద్యా సంవత్సరం బీఫార్మసీ మొదటి సంవత్సర తరగతుల్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధులు, ఆరోగ్య సమస్యలు అధికమవుతున్న ప్రస్తుత తరుణంలో ఫార్మసీ రంగం ప్రధాన పాత్ర వహిస్తోందని చెప్పారు. ఫార్మసీ కళాశాలకు అవసరమైన సదుపాయాలు అందిస్తామని తెలిపారు. రెక్టార్ పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ యువత సమాజాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఓఎస్డీ కె.సునీత మాట్లాడుతూ మందుల ప్రభావాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, రోగుల ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యపాత్ర వహించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో బాలుర వసతి గృహాల చీఫ్ వార్డెన్ నాగరాజు, కాలేజీ ప్రిన్సిపాల్ ఏ. ప్రమీలరాణి, అధ్యాపకులు రవిశంకర్‌రెడ్డి, విజయకిశోర్, మస్తానమ్మ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

జూన్ నాటికి తొలివిడత ఇళ్ల నిర్మాణం పూర్తిచేద్దాం

ఎమ్మెల్యే శివకుమార్ వెల్లడి



జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: నియోజకవర్గంలోని జగనన్న కాలనీల్లో తొలివిడత మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని జూన్ నాటికి పూర్తిచేయాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నట్టు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వెల్లడించారు. ఇళ్లస్థలాలను ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇస్తున్నందున లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ పరిధిలోని పేదలకు ఇళ్లస్థలాలను సమకూర్చిన పెదరావూరు-2, గోలీడొంకలోని జగనన్న కాలనీల లే అవుట్లను శుక్రవారం ఎమ్మెల్యే శివకుమార్ సందర్శించారు. అక్కడ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. మెటీరియల్ డంపింగ్ గోడౌన్లను చూశారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న లబ్ధిదారులతోనూ మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మోటారుబైక్‌పై లే అవుట్లను, అక్కడి ఇళ్ల నిర్మాణ పనుల తీరును నిశితంగా పరిశీలించారు.

27 వేల మందికి ఇళ్లస్థల పట్టాలు

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 27 వేల మందికి ఇళ్లస్థల పట్టాలను ఇచ్చినట్టు గుర్తుచేశారు. పేదలకు ఇచ్చిన లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు బ్యాంకులతో రూ.35 వేల చొప్పున రుణాలను ఇప్పిస్తూ నిర్మాణాల ఆరంభానికి మార్గం సుగమం చేస్తున్నట్టు వివరించారు. సొంతంగా ఇళ్లు కట్టుకోలేని పేదల కోసం ప్రభుత్వమే ఇళ్లను నిర్మించి ఇస్తోందని చెప్పారు. పెదరావూరు-1, బుర్రిపాలెం జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతున్నట్టు చెబుతూ పెదరావూరు-2, గోలీడొంకలోనూ నిర్మాణం వేగవంతం చేసేలా ప్రణాళికను రూపొందించినట్టు వివరించారు. లబ్ధిదారులు తగిన విధంగా స్పందించాలని కోరారు. హౌసింగ్ ఈఈ భాస్కర్, డీఈఈ రఫీ, పార్టీ నేతలు తాడిబోయిన రమేష్, గుదిబండి కృష్ణకిశోర్ రెడ్డి (కిట్టూ), అక్కిదాసు కిరణ్, రెడ్రౌతు బాలరాజు, గోపాలం శరత్, బెల్లంకొండ మోషే ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి



సచివాలయం సిబ్బందికి ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పిస్తున్న హౌసింగ్ ఏఈ సుబ్బారావు

చివలూరు(కొల్లిపర): పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇళ్లను మార్చిలోపు పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఎంపీడీవో పి.శ్రీనివాసులు, తహసీల్దారు జి.నాంచారయ్య సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చక్రాయపాలెం, చివలూరు గ్రామంలోని సచివాలయం సిబ్బంది, కార్యదర్శి, లబ్ధిదారులకు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెండు గ్రామాల్లో 144 ఇళ్లు నిర్మితమవుతున్నాయని, ఇందులో 15 వివిధ దశల్లో ఉన్నాయని, మిగిలిన 129 వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న లబ్ధిదారులకు కాంట్రాక్టర్ ఇళ్లు నిర్మించి ఇస్తారని వివరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సమతవాణి, సర్పంచ్ బొంతు వేణుగోపాలరెడ్డి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి



ఫ్లిప్‌బుక్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, తదితరులు

పట్నంబజారు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. పర్యావరణ ప్రగతి - మనందరి లక్ష్యం కావాలన్న సందేశంతో విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పించే దిశగా ఐటీసీ, ఎమ్మెస్కే, ఫీనిక్స్ సంస్థలు ప్రత్యేకంగా ప్రచురించిన ఫ్లిప్ బుక్‌ను శుక్రవారం బృందావన్ గార్డెన్స్‌లోని కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ అతివృష్టి లేదంటే అనావృష్టి, కరువు, కాటకాలకు ప్రధాన కారణం ప్రకృతిలో సమతుల్యత లోపించడమేనని తెలిపారు. ప్రకృతిని కాపాడడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో 20కోట్ల మొక్కలు నాటిందని గుర్తుచేశారు. కేవలం ప్రభుత్వం పూనుకున్నంతనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం కాదనీ, ప్రజలంతా భాగస్వాములైనప్పుడే విజయవంతమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సుస్థిరమైన పరిష్కార మార్గాలు తెలుసుకుని ప్రభుత్వానికి సహకరించినప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని పేర్కొన్నారు. అందమైన, ఆరోగ్యకరమైన సమాజం ఆవిష్కారానికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని చెప్పారు. పిల్లలకు ఫ్లిప్ బుక్స్ ద్వారా అవగాహన కల్పించేందుకు సిద్ధమైన నిర్వాహకుల్ని అభినందించారు. కార్యక్రమంలో ఐటీసీ, ఎమ్మెస్కే, ఫీనిక్స్ మేనేజర్ కె.నారాయణ, నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ టి.తిరుపతిరెడ్డి, ప్రతినిధి యస్.ప్రదీప్ కుమార్, మిర్చియార్డు వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), పార్టీ నేతలు గులాం రసూల్, వక్ఫ్ బోర్డు జాయింట్ సెక్రటరీ సుభాని, సోమి కమల్, బీడింగ్ సుభాని, రబ్బాని, వెంకట్రావు, కోటేశ్వరరావు, నవీన్ పాల్గొన్నారు.

వేగం కన్నా ప్రాణం మిన్న

పట్నంబజారు: వేగం కన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి డ్రైవర్ గుర్తుంచుకోవాలని డీటీసీ షేక్ కరీం చెప్పారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వర్ణభారతీనగర్‌లోని ఆర్టీవో కార్యాలయంలో లారీ, స్కూల్ బస్సులు, ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీసీ కరీం మాట్లాడుతూ రహదారి భద్రత సామాజిక బాధ్యతగా గుర్తెరగాలని సూచించారు. గత ఏడాది జిల్లాలో జరిగిన 1071 రోడ్డు ప్రమాదాల్లో 398 మంది మృతి చెందారని, 1011 మంది గాయపడి వారి కుటుంబాల్లో తీరని విషాదం నింపారని వెల్లడించారు. విధులకు బయలుదేరే ప్రతి డ్రైవర్ ఒక్కసారి తన కుటుంబాన్ని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.రహదారి ప్రమాదరహిత జిల్లాగా గుంటూరును నిలపాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేయాలని కోరారు. ఏపీఎస్ ఆర్టీసీ డెప్యూటీ సీటీఎం ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ తమ ప్రయాణంలో ఏకాగ్రత కలిగి ఉండాలని చెప్పారు. రహదారి భద్రత సూచనలు పాటిస్తూనే.. ఇతర వాహనాల్ని ఓవర్ టేక్ చేయాలని సూచించారు. విద్యాసంస్థల డ్రైవర్లు బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు తమపై నమ్మకంతో వాహనంలో ఉన్నారన్న విషయాన్ని గుర్తించాలని చెప్పారు. రోడ్ సేఫ్టీ ఎన్జీవో రాజకుమారి మాట్లాడుతూ ప్రమాదాలబారిన పడిన ఎంతో మంది జీవచ్ఛవాలుగా బతుకుతున్నారని, ఇటువంటి పరిస్థితులు మరెవ్వరికీ రాకూడదని చెప్పారు. ఎంవీఐలు రాఘవరావు, గోపాల్, మల్లీశ్వరి, సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు వాకర్స్ క్లబ్ వార్షికోత్సవం

తెనాలి: వాకర్స్ క్లబ్, తెనాలి 23వ వార్షికోత్సవం ఈనెల 22న ఉదయం 7.30 గంటలకు స్థానిక కవిరాజ పార్కులోని వీజీకే భవనంలో జరుగుతుందని క్లబ్ అధ్యక్షుడు గుత్తా వెంకటరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కొల్లూరు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. వార్షికోత్సవం సందర్భంగా సూరపనేని రాంప్రసాద్, దాసరి వసుమతి, వంగల జగదీశ్వరిలను ఉత్తమ వాకర్, ఉత్తమ మహిళా వాకర్, ఉత్తమ యోగసాధకుల బిరుదులతో సత్కరించనున్నట్లు వివరించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ పుస్తక ఎంపిక సలహా కమిటీలో హకీంజాని

తెనాలి: గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ పుస్తక ఎంపిక సలహా కమిటీ సభ్యుడిగా స్థానిక ఫ్రీలాన్స్ జర్నలిస్టు, బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జాని ఎంపికయ్యారు. 2020-21 సంవత్సరానికి ఎంపిక చేసిన కమిటీ సభ్యులనే ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్టు కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తాజా ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.యూస్సీలక్ష్మి వర్తమానం పంపినట్టు హకీంజాని తెలిపారు. సలహా కమిటీలోని 19 మంది సభ్యుల్లో హకీంజాని ఒకరు. జిల్లా గ్రంథాలయాలకు అవసరమైన పలు విభాగాల పుస్తకాలను కమిటీ ఎంపికచేసి జాబితాను జిల్లా గ్రంథాలయ సంస్థకు పంపుతుందని వివరించారు.

అధిక లోడుతో వెళ్తున్న లారీ సీజ్

తెనాలిరూరల్: పరిమితికి మించి అధిక లోడుతో వెళుతున్న లారీని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. తెనాలి మండలం కొలకలూరు వద్ద నందివెలుగు-గుంటూరు రోడ్డులో అధిక ఇసుక లోడుతో వెళుతున్న లారీని ఎస్ఈబీ అధికారులు శుక్రవారం గుర్తించారు. సీజ్ చేసి కేసు నమోదు చేసి రూరల్ పోలీసులకు అప్పగించారు.

లెక్కల మాస్టార్‌గా కలెక్టర్..



గుంటూరు ఎడ్యుకేషన్: కలెక్టర్ లెక్కల మాస్టార్‌గా పాఠాలు బోధించారు. పట్టాభిపురంలోని రవీంద్ర నగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. టెన్త్ విద్యార్థుల తరగతి గదిని పరిశీలించారు. సమ్మెటివ్ అసెస్‌మెంట్-1 (ఎస్ఏ) పరీక్షల్లో వచ్చిన మార్కుల గురించి ఉపాధ్యాయుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గణితంలో 95 మార్కులు సాధించిన మీర్ సైదా, ఇంగ్లిష్‌లో 89 మార్కులు పొందిన యూసఫ్ లుక్మాన్, బి. గిరిధర్‌తో పాటు 86 మార్కులు పొందిన బి. సంరక్షితను అభినందించి, వారికి పెన్నులను బహూకరించారు. ఏప్రిల్‌లో జరిగే ఫైనల్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వీలుగా ప్రీ-ఫైనల్ పరీక్షలో మంచి మార్కులు సాధించిన వారికి బహుమతులు ప్రదానం చేస్తానని చెప్పారు. విద్యార్థుల్ని గణిత శాస్త్రంపై ప్రశ్నలు అడిగారు. సబ్జెక్టు కష్టతరం కాదని, మనసు పెట్టి అర్థం చేసుకుంటే చాలా సులభమని సూచించారు. డ్రాయింగ్ క్లాసులో విద్యార్థులు వేసిన చిత్రాల్ని చూసి అభినందించారు. అనంతరం మన బడి నాడు-నేడు ద్వారా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట డీవైఈవో కె. సుధాకర్‌రెడ్డి, ఎంఈవో అబ్దుల్ ఖుద్దూస్, ఉపాధ్యాయులు ఎన్‌బీ తిలక్, బీఎస్ రామకృష్ణ ఉన్నారు.

విధుల్ని బాధ్యతతో నిర్వహించాలి: జేసీ



గుంటూరు వెస్ట్: ప్రభుత్వ శాఖల అధికారులంతా విధుల్ని బాధ్యతతో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా రవాణా, ఆహారం, నిత్యావసర సరుకుల సరఫరా తదితర అంశాల్లో చేసిన తనిఖీల వివరాల్ని సక్రమంగా అందించాలని ఆమె సూచించారు. పెట్రోల్ బంకులు, రేషన్ దుకాణాలు, హోటల్స్, రైస్ మిల్లర్లు ప్రజలకు అందించే సేవల్లో లోపాల్ని గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి నెలా రెండో శుక్రవారం నిర్వహించే సమావేశాలకు తప్పక రావాలని చెప్పారు. సమావేశంలో డీఎస్‌ఓ పద్మశ్రీ, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ జి.లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.